18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 పేజీలు : 12

## ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి

- దశల వారిగా ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ
- 104 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 3 లక్షల 62 వేల సాయం అందజేత

2 లో



### మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని

# విద్యా బోధన చేయాలి

- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- ఘనంగా జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం.



మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 05):మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యా బోధన చేయాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, వందేమాతర గీతం ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 39 మంది ఉపాధ్యాయులకు శాలువా, మెమోంటో, మిగతా 3లో

### మీరు చూపించిన మార్గమే

# శిరోధార్యం..!

- గురుపూజోత్సవంలో గురువులకు పాదాభి వందనం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



గురువులకు పాదపూజ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, వశాలవెంకట్రామ్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాదపూజ చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి మిగతా 2లో

### విద్యార్థుల అభివృద్ధి - భవిష్యత్ సాధనలో

# గురువుల పాత్ర కీలకం

- ఉపాధ్యాయుల ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ
- మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 05): ఉపాధ్యాయుల ప్రాముఖ్యత విద్యార్థులకే కాకుండా, అందరికి తెలియాలనే ఉద్దేశ్యంతోనే గురు పూజోత్సవాన్ని జరుపుకుంటారని, విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. గురువారం మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గౌతం విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి, డా.సర్వేపల్లి రాధా కృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... మిగతా 3లో

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వం

- గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- పేద విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది
- మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 05): నాదర్గుల్‌లో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అకస్మకంగా తనిఖీ చేశారు.మహేశ్వరంనియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట మంతి నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ....

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిందని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పట్టించుకున్న పాపాన పోవట్లేదని అన్నారు. రెసిడెన్షియల్‌లో చదువుకున్న విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతూ మరీ విద్యా వ్యవస్థను ముందుకు కొనసాగించ లేకపోతున్నారని తెలిపారు. తాగడానికి మంచినీరు నాణ్యమైన ఆహారం అందించలేక పేద విద్యార్థుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభుత్వం ఆటల ఆడుకుంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో పేద విద్యార్థులకు న్యాయం చేయాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ దాన య్య పాఠశాల సిబ్బందితోపాటు విద్యార్థులు ఉపా ధ్యాయులు కార్పొరేషన్ కమిషనర్ జీ.రఘు, ఏఈ వినీల్ గౌడ్, కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామి రెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు చుక్క శివకుమార్, నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, జెనిగా శ్రీనివాస్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తనిఖీ చేసిన మాజీమంత్రి.

# ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ట్-15) : ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని దశల వారిగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుతాయని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలలోని శివ గార్డెన్స్‌లో గరువారం 104 మంది లబ్ధిదారులకు రూ.1,03,62,948 కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఆర్డీఓ అనంత రెడ్డి, తహశీల్ధార్ సుదర్శన్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణవిజయశేఖర్ రెడ్డితో కలిసి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులతో పాటు ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ ఎంపీ ఎన్నికల కోడ్‌తో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు జాప్యం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిన కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను ప్రస్తుతం ఇవ్వటం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న మిగతా చెక్కులను సైతం త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, రేషన్ కార్డులు, ఫించన్లు, ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం రాష్ట్రంలో 9 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. అప్పులు తీర్చుకుంటూ తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సిన భాద్యత తమ ప్రభుత్వం పై ఉందన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు నిరుపేద తల్లిదండ్రులకు ఎంతో భరోసా అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు దశల వారిగా అందజేస్తామన్నారు. సీఎం రేవంత్‌తోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కిందిస్థాయి నుంచి ఎవరి ప్రోత్భలం లేకుండా కష్టపడి పైకి వచ్చాడు కాబట్టి అన్ని వర్గాల కష్టాలు తాను స్వయంగా చూశాడన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. భారీ వర్షాలతో వరదల్లో చిక్కుకున్న వారికి ఆపన్న హస్తం అందించాల్సిన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం పనితీరు పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రకృతి వైపరిత్యానికి జనజీవితం అతాలకుతలం అవుతుంటే ఓదార్చాల్సిన నాయకులు ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్, కొలన్ శ్రీధర్‌రెడ్డి, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణవిజయాశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో 8 కోట్ల 69 లక్షలతో పల్ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 05) : నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పల్ వార్డులలో 8 కోట్ల 69 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కోట్ల రూపాయలు కేటాయిస్తుందని తెలిపారు.మున్సిపాలిటీ అధికారులు ఎప్పటికప్పుడు వార్డులలో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవా లన్నారు.నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు.వచ్చే మరో ఆరు నెలల్లో అన్ని కాలనీలలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేస్తామన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీకి అధిక మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతామని తెలిపారు.గత కొన్ని రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోషికె ఐలయ్య, మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి ,కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మర్రి





మాధవి మహేందర్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, మేతరి అనురాధ దర్శన్,గుండా భాగ్యమ్మ ధనరాజ్, రేవెల్ల హరిత యాదగిరి ,బొక్క రవీందర్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్,నాయకులు సామ బీంరెడ్డి, ఓర్సు శ్రీనివాస్, భద్రయ్య, రాగ్యా నాయక్ రాజు నాయక్, హనుమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05) :షాబాద్ మండల కేంద్రంలో గల హెూలీ స్పిరిట్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు అందరూ హెూలీ స్పిరిట్ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సంగీత తో పాటు మిగతా ఉపాధ్యాయులందరినీ సన్మానించి బహుమతులు ఇవ్వడం జరిగింది. పిల్లలందరూ నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతం



కేశంపేట్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 5): మండల పరిధిలోని పలు గ్రామాల మహిళలు కళ్యాణ లక్ష్మి అర్హులైన వారికి షాదనగర్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కేశంపేట మండలం పరిధిలోని 30 మంది మహిళలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అర్హులైన కళ్యాణ లక్ష్మి ఆడపడుచులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కార్యక్రమం నిరంతరం ఉంటుందని పెండ్లి చేసిన ఆడపిల్లలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఎవరు ఎలాంటి అపోహలకు గురి కావద్దని వివాహం అయినా ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ తాసిల్దార్ ఆజం అలీ , కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరశం, ఆర్ ఐ, నిడుదవెల్లి భాస్కర్ గౌడ్, మనోహర్, పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలతో.. వినాయకుడి ఉత్సవాలను జరుపుకోవాలి : ఏసిపి కెవిపి రాజు



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ మేడిపల్లి సిఐ ఏ. నరసింహా రావు గారి ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్న %ూజూ% కె. వి. పి రాజు హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలను శాంతి బద్రతలకు సహకరిస్తూ ప్రశాంతమైన వతావరణములో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకులకు తెలియజేశారు. ప్రజా శాంతికి భంగం కలగకుండా జరుపుకోవాలని తెలిపారు, నిబందనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ మండపము వద్ద యువకులు, భక్తులు ఎంతటి వారైనా సరే మత్తు పానీయాలను సేవించరాదని సూచించారు. మద్యం తాగి వచ్చి శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచనలు చేశారు. గణేష్ మండపం వద్ద నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమములో హైదబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ %ంఱ% తేజమ్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### మీరు చూపించిన మార్గమే

# శిరోధార్యం..!

**మొదటిపేజీ తరువాయి...** గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గురువులుగా మీరు చూపిన మార్గమే మాకు శిరోధార్యమని, మీ మాట ఎన్నటికీ జవదాటమని, అన్యాయాలు అక్రమాలకు దూరంగా ఉంటూ పదిమందిని ఆదుకోవడంలో ముందుంటామని హామినిచ్చారు. అంతకుముందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్‌పిటిసిలు, పలువురు నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు..అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గురువు గొప్పదనం మాటల్లో చెప్పలేనిదన్నారు. సమాజానికి దిశానిర్ధేశం చేసేది గురువులేనని అన్నారు. గురువు లేకపోతే ఈ సమాజం అంధకారంగా మారుతుందని ఈ సమాజం అభివృద్ధి చెందాలంటే గురువు ఆవశ్యకత ప్రధానమని అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు వంగూరి గంగిరెడ్డి, నర్సింహ్మరెడ్డి, శివ నాగయ్య, జనార్ధన్, మహమ్మద్ అలీ, మన్నాన్, వేణుగోపాల్, గోపాల్ రెడ్డి, మదన్‌మోహన్, అర్జునప్ప, స్వరాజ్ బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయురాళ్ళు పలువురుని సన్మానించి ఎమ్మెల్యే పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, తాండ్ర కాశినాథ్ రెడ్డి, చెన్నయ్య, ఆగిరి రవికుమార్ గుప్తా, సరాపు జగదీష్,, చెంది తిరుపతిరెడ్డి, రఘు, ముబారక్ ఖాన్, రామారావు, బస్వం, మహమ్మద్ ఇబ్రహీం, ఖాదర్ గోరి, పురుషోత్తం రెడ్డి, సురేష్ రెడ్డి, అందే మోహన్, సయ్యద్ ఖదీర్, చంద్రశేఖర్, జమ్రుత్ ఖాన్, లింగారెడ్డిగూడెం అశోక్ పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవం

### అధ్యక్షులుగా పిరాటీ అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా ధనరాజ్



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 05): ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని యుటిఎఫ్ మండల కమిటీ తీర్మానం చేసింది. యాచారం మండల కేంద్రంలో యుటిఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పిరాటి అంజయ్య, ఉపాధ్యక్షులుగా కే రామ్మోహన్, మహిళా ఉపాధ్యక్షులుగా కే లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శిగా ఏ ధనరాజు, కోశాధికారిగా బిఏ సంజయ్ కుమార్, కార్యదర్శులుగా ఆర్ కిషన్, బి కృష్ణయ్య, కే జగదీష్, కే రమేష్, కే గోపాల్ ఎన్నుకున్నారు. ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా తొట్ట యాదయ్య, వివో టి టి కన్వీనర్ బి జంగయ్య, మహిళా సబ్ కమిటీ కే సరిత, ఆడిట్ కమిటీ కే కృష్ణవేణి ఈ కమిటీని జిల్లా అధ్యక్షులు ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాగన్నగూడ లో నూతన నాబార్డ్ డి డి ఎం క్లస్టర్ కార్యాలయం ప్రారంభం.





తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 05) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడలో గురువారం రంగారెడ్డి జిల్లా నాబార్డ్ డి డి ఎం క్లస్టర్ కార్యాలయాన్ని డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, నాబార్డ్ సీజీఎం చింతల సుశీలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ, నాబార్డ్, వివిధ బ్యాంకుల అధికారులు,డీసీసీబీ సీఈఓ,సహకార సంఘాల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యా బోధన చేయాలి



స్పీకర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్,తదితరులు.

***మొదటిపేజీ తరువాయి...***

ప్రశంస పత్రాలతో శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, పరిగి, తాండూర్, చేవెళ్ల శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి లతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ఎన్నో అద్భుతాలను సృష్టించారన్నారు. ఆ మహనీయులను స్మరించుకుంటూ విద్య పట్ల ఆసక్తిని పెంచాలని సభాపతి తెలిపారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే నానుడి ఉంది అంటే ఉపాధ్యాయుల పట్ల సమాజంలో ఎంత గౌరవం ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఏ దేశ భవిష్యత్తు అయిన తరగతి గదుల్లోనే ప్రారంభమవుతుందని, సమాజానికి ఉపయోగపడే గురువుకు మన సమాజంలో ఎంతో గుర్తింపు ఉంటుందని, జీవితాలను మలుపుతిప్పే శక్తి గురువులకే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మనకు విద్యాబోధనలు అందించి, మన ఎదుగుదలకు కారకులైన గురువులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెబుతూ... తను చదువుకున్న రోజుల్లోని జోసెఫ్, లెక్కల మాస్టారును స్పీకర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యాబుద్ధులను నేర్పించి ఆర్థికంగా, రాజకీయంగా, ఉన్నత స్థాయి ఉద్యోగులుగా తీర్చి దిద్దిన ఘనత ఉపాధ్యాయులదేనని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 26 వేల పాఠశాలల్లో 20 లక్షల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, ఇందులో ఎక్కువగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకుంటారని ఆయన తెలిపారు. విద్యాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్లో 21 వేల కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని స్పీకర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో 20 ఎకరాలకు స్థలానికి తగ్గకుండా భూములను ఎంపిక చేసి సమీకృత పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని ఆయన అన్నారు. ప్రైవేటు రంగాలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ.. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లేందుకు త్రిసభ్య విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెల కోల్పడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, పరిశ్రమలు రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఆడపిల్లలు కూడా విద్య పట్ల ఆసక్తిని పెంచుకోవడంతో పాటు ఉద్యోగాల్లో రాణించేందుకు ముందుకు రావాలని స్పీకర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... జీవితంలో విద్యకు మించింది ఏది లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని, మార్పులకు అనుగుణంగా తమ జీవితాలను గొప్పగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. దేశ రూపు రేఖలు మార్చాలంటే విద్య వల్లనే సాధ్యమని చెప్పిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు మొట్టమొదటి గురువు తన తల్లియేనని ఆయన అన్నారు. జిల్లాలోని 951 పాఠశాల ఉండగా ఇప్పటికే 250 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని , మిగతా పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు. శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే ముందు బాగానా నిలుస్తారని తెలిపారు. ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ లో చేసిన ఘనత ఉపాధ్యాయులదేననిఆయన అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... సమాజంలో మనము ఎంతటి స్థాయిలో ఉన్నప్పటికీ అలా ప్రభావితం చేసిన ఉపాధ్యాయులే గొప్పవారు అన్నారు. ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి చదువు వంటి ఆస్తివలెను ఇతర దేశాల్లో కూడా భారతీయులు మెరుగ్గా పనిచేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిగి శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల భాగంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను మహిళా సంఘాలతో చేపట్టినట్లు ఆయన తెలిపారు. చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ... ప్రతి ఒక్కరము విద్యార్థి దశ నుండే వచ్చినవారమని, ఉపాధ్యాయులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదిగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి తమ శాయశక్తుల పని చేయాలని ఆయన కోరారు. తాండూరు శాసనసభ్యులు బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులను అత్యున్నత స్థాయిలో చేర్చేది ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే గౌరవానికి ప్రతీక అని తెలిపారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్వేపల్లికి ఘననివాళి



కీసర,మేజర్ న్యూస్:ఉపాద్యాయ దినోత్సవం పురస్కరించుకుని కీసర మండల కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పీఆర్టియు సభ్యులు ఘన నివాళి సమర్పించారు. మేడ్చల్ జిల్లా పీఆర్టియు శాఖ ఆధ్వర్యంలో సర్వే పల్లి జయంతి వేడుకలు ఘనంగా గురువారం జరిపారు. కార్యక్రమంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రసంగించారు. పీఆర్టియు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇంత పెద్ద విగ్రహం ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని ఉపాద్యాయ మిత్రులకు ఉపాద్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కీసర మండల ఉపాద్యాయులను, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డిల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కీసర మండల ఎంపిడివో గ్యామా నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, కీసర మండల శాఖ అధ్యక్షులు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్, మేడిపల్లి మండల అధ్యక్షులు ఈ. వెంకట్ రెడ్డి, కాప్ర మండల ప్రధాన కార్యదర్శి ఎం. బాలకృష్ణ, రాష్ట్ర బాధ్యులు వి. రాంరెడ్డి , జి. వెంకటేశ్వర్లు, వేదవతి, వెంకటేశం, జిల్లా బాధ్యులు విజయలక్ష్మి, విఠల్, నౌషీర్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భిక్షపతి, మండల బాధ్యులు సిహెచ్. శ్రీనివాస్, సుధాకర్, విజయశ్రీ, జ్యోత్స్న, కొండల్, సునీత, మాధవి, శశిరేఖ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

- జడ్పీహెచ్ఎస్ అగ్గనూర్ పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిఓ యాదయ్య







యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):
మండలం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ అగ్గనూరు పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం యాలాల యాదయ్య అగ్గనూర్ వెంకటయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): మండలం కేంద్రంలో హెచ్ఎం మల్లమ్మ ఆధ్వర్యంలో మండల పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ఆవరణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషదా యకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు భాగ్యమ్మ,స్వరూప రాణి,ప్రమీల, శ్వేత, భూదేవి,ప్రభావతి,ఖాసింబి, మనీషా,గీత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిలో
పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 5): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. సమాజంలో గురుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి హరిలాల్, పీఆర్టీయు, టీపీయుఎస్, యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధి- భవిష్యత్ సాధనలో

# గురువుల పాత్ర కీలకం



విద్యార్థులు చిన్ననాటి నుండి వారికి నచ్చిన ఉపాధ్యాయులను రోల్ మోడల్ గా భావించి వారి భాష, ఆహార్యాన్ని, నడవడికను అనుసరిస్తూ ఉంటారని, అందుకే ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. గురువు యొక్క ప్రాముఖ్యతను అందరికి తెలియజేయడానికే ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటా మన్నారు. విద్యార్థుల అభివృద్ధీ – భవిష్యత్ సాధనలో గురువుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల ద్వారా లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, మీరు ఇచ్చే ఫలితాలు ర్యాంకులతోనే మార్కులతోనో కాకుండా వారి జీవితాలను మౌల్డ్ చేసేలా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ పిల్లలను ఇన్ స్పైర్ చేయాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ముందుగా అందరికి గురుపూజా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**విద్యార్థులను తీర్చి దిద్దడంలో గురువులదే ప్రధాన పాత్ర : అదనపు కలెక్టర్ రాధికా గుప్తా** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ... విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ యొక్క ప్రధాన మైన పాత్ర ఉంటుందన్నారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అదనపు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జిల్లా విద్యా శాఖాధికారిణి ఐ.విజయ కుమారి జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టరుకు జ్ఞాపికలను అందజేసారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమోంటోతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం
6 సెప్టెంబర్ 2024

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని పోతూ పని చేస్తున్నామని ఆయన వివరించారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలో పలు అభివృది పనులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ కార్పోరేషన్ సొసైటీ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టీపీసీసీ అధ్యక్షులు ముంగి జైపాల్‌రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ చైర్మెన్ రేఖాయాదగిరి, కౌన్సిలర్ బొల్లి యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మైలారం ప్రదీప్‌కుమార్, కుమ్మరి శేఖర్, మక్తా గణేష్‌సింగ్, బొల్లి కిషోర్ యాదవ్, బుడాల అరుణ్‌కుమార్ ముదిరాజ్, మొద్దు సాయిరాం ముదిరాజ్, వట్టినాగులపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్‌పల్లి గ్రామ బోడోని కుంట ఎఫ్టీఎల్‌ని రక్షించండి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్‌పల్లి గ్రామ రెవెన్యూలో వున్న బోడోని కుంట (చెరువు) ఎఫ్టీఎల్ పూర్తి నీటి నిల్వ సామర్ధ్యం పరిధిలో గత కొంతకాలంగా ఫీకాస్ట్ వాల్‌ని నిర్మంచారు. దీంతో గ్రామంలోని మూగ జీవాలు నటిని త్రాగడానికి ఇబ్బందిగా మారింది. అందువల్ల ఈ బోడోని కుంటలో ఫ్రీకాస్టని తొలగించి కుంటను కాపాడాలి ఈ ఘటనకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుల్తాపల్లి గ్రామ యువ నాయకులు వీరచారి రంగారెడ్డి జిల్లా నీటిపారుదల అధికారి దుదియాకి ఫిర్యాదు సమర్పించారు. చెరువులు, కుంటలు, కాపాడుకునే బాధ్యత మనపైనే వున్నదని ఈ సందర్భంగా వీరచారి అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఈశ్వర్, చాకలి దేవేందర్, కశ్యప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లి ప్రజలను ఓటు బ్యాంక్ కోసమే వాడుకున్నారు

## ★ మున్సిపాలిటిలో డ్రైనేజీ రోడ్ల దుస్థితిపై కాంగ్రెస్ నేత కేఎల్ఆర్ ఆవేదన





జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 05): ఓటు బ్యాంక్ కోసమే జల్‌పల్లి ప్రజలను గత పాలకులు వాడుకుని, మాయ చేశార ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జల్‌పల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. హైద్రాబాద్ నగరానికి దగ్గర ఉన్న జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రజలను ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకున్నారని బీఆర్ఎస్ నేతలపై మండి పడ్డారు. మురికి కంపుతో దోమలు, దర్వాసనతో బాధపడుతున్నామని కేఎల్ఆర్‌కు మహిళలు ఫిర్యాదు చేశారు. డ్రైనేజీ వ్యవస్థను బాగుచేశాక రోడ్లు వేస్తామని హామి ఇచ్చారు. మున్సిపాలిటీలో బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ బుడమల యాదగిరి, యూసూఫ్ ఖాద్రి, నవీన్ గౌడ్, యూసూఫ్‌పటేల్, మస్నా రవి, భాస్కర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# పాల్మాకుల్ మోడల్ స్కూల్‌లో సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : శంషాబాద్ మండల పరిధిలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో గురువారం నాడు సర్వేపల్లి రాధక్రిష్ణన్ జయంతి సందర్బంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సంర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణుప్రియ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూల మాలవేసి నిశాళులర్పించారు. ఆమె మాట్లాడుతు... సమాజంలో తల్లితండ్రి తర్వాత గురువులదే ప్రత్యేకమైన స్థానం సమాజంలో ఎలా నడుచుకోవాలో, విధ్యా బుద్దలు నేర్పేది ఒక్క గురువు మాత్రమే అన్నారు. అందుకే లోకంలో గురవులకు ప్రత్యేకమైన స్థానముందన్నారు. అజ్ఞానం పొరలు తొలగించి జ్ఞాన దీపికను వెలిగించేది గురువు మాత్రమే అన్నారు. పాఠశాల విధ్యార్ధులు ఉపాధ్యాయ వేశ ధారణలో తరగతి గదులో పాఠాలు భోదించి అనలించారు. అనంతరం విధ్యార్ధులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రయంలో విధ్యార్ధులు, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుంది

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి
- వీర యోధుల చరిత్ర స్మరణ, ప్రచారానికై బుక్‌లెట్ ఆవిష్కరణ



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-05) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలో గొప్ప పోరాటమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రాచారి అన్నారు. రావినారాయణ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 7-17వ తేది వరకు తెలంగాణ వీర యోధుల ప్రజా పోరాట చరిత్ర ప్రచారానికై ప్రచురించిన బుక్‌లెట్‌ను గురువారం సిపిఐ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూర్ భూపోరాట కేంద్రం రావినారాయణ రెడ్డి కాలనీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీర యోధులను చరిత్రను ప్రజలు తెలియజేయానలి వారి చరిత్రను బుక్‌లెట్ రూపంలో ప్రజలకు అందించాలనే ఉద్ధేశ్యంతో సిపిఐ రాష్ట్ర పార్టీ నిర్ణయించిందన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని కొన్ని మతతత్వ రాజకీయ పార్టీలు హిందూ ముస్లీం పోరాటంగా చిత్రికరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రజా పోరాటంగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలు నడిపిన వీరోచి పోరాటం అన్నారు. సుమారు 4 వేల మంది వీరులు ఈ పోరాటంలో అమరులయ్యారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించాలనే చూస్తే సిపిఐ పార్టీ ఊరుకోదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు సామిడి శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, నాయకులు అజ్మీర హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, వంశీ, వర్ధన్ తైలి మధు, పొన్నాల యదగిరి, దాసరి ప్రసాద్, నారాయణ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థి ఉన్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులు

## ఉపాధ్యాయులను సన్మానించిన సివిల్ శ్రీనివాస్ యాదవ్




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : విధ్యార్థి ఉన్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సివిల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికిఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామంలో శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు, తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఆయన ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేస్తు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌మూర్తి, అంబాజీ, నాయకులు నరేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు నసీమా సుల్తానా, ఉపాధ్యాయులు కేశవులు, శేఖర్, వెంకట్రామిరెడ్డి, పరమేష్, శ్రీదేవి, గీత, పెర్సీస్, శోభా, రహేమాన్, ప్రసూన, ఆదర్శ రావు, ఆసియా, విద్యా కమిటీ చైర్మన్ శోభ, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల సి.ఐ జగదీష్‌కు ఎల్‌హెచ్‌పిఎస్ నేతల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన జగదీష్‌ను గురువారం లంబాడహక్కుల పోరాటసమితి జిల్లా కార్యవర్గసభ్యులు జఠావత్ లాలునాయక్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపులో ఎలాంటి అలసత్వం, పక్షపాతానికి త ఆవులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరుతూ సి.ఐ ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, గిరిజన సంఘాల నాయకులు నేనావత్ బాష నాయక్ ఉన్నారు.

## సూర్య ఎఫెక్ట్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : నార్సింగి మార్కెట్ పశువుల వ్యర్థాల నివారణకు చర్యలు తీసుకోవాలి అనే శీర్షిక సూర్యదినపత్రికలో ప్రచురితం కావడంతో గురువారం నార్సింగి మున్సిపల్ అధికారులు స్పందించారు. మార్కెట్‌లోని పశువుల వ్యర్థాలను జేసీబీలతో తొలగించారు. దీంతో సూర్య దినపత్రికకు నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

# పాత నిధులతోనే అభివృద్ధి పనులు

**● కొత్త ఎమ్మెల్యే తోని కొత్త నిధులు సున్నా ● పాత పనులు జరిగిన వారికి పేమెంట్స్ ఇవ్వకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారు ● ఇదే కొనసాగితే పెద్ద ఎత్తున ధర్నాకు పునుకుంటాం ● బీఆర్ఎస్ పార్టీ నేతల వెల్లడి**

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గం లోని వివిధ మండలాల ప్రాంతలలో గతంలో మంజూరైన నిధుల తోనే వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఎంతో కృషి పట్టుదలతో అప్పట్లో కోట్లాది రూపాయల నిధులు తెచ్చారని తాండూరుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో గురువారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి స్పెషల్ గ్రాంట్ కింద ఇరవై ఎనిమిది వందల కోట్ల రూపాయలు తెచ్చారని,ఈ నిధుల తోని తాండూరు టౌన్ తోపాటు ప్రతి గ్రామానికి యబ్భై లక్షల రూపాయలు కేటాయించారాని, మున్సిపాల్టీ లోని ప్రతి వార్డుకు కోటి రూపాయల చొప్పున మంజూరు చేసారని వారు గుర్తుచేశారు. ఈ నిధుల తోని అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ఇప్పుడు వాటికి నిధులు రాకుండా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అడ్డుకుంటున్నారని నేతలు విమర్శించారు. ఇటీవల తాండూరుకు వచ్చిన మంత్రులు,పాత పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం విడ్డురంగా ఉన్నదని వారు అన్నారు.ఎమ్మెల్యే



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.

మనోహర్ రెడ్డి కొత్తగా ఎలాంటి నిధులు తేలేదని, పాత నిధులతోనే పనులు చేపట్టి కొత్తగా తెచ్చామని చెప్పుకుంటున్నారని వారు విమర్శించారు. తాండూరు అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎనలేని కృషి చేశారని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరితే బిల్లులు ఇప్పిస్తానని ఎమ్మెల్యే చెప్పడం తో పలువురు సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారని,ఇప్పుడు వారి పరిస్థితి బిల్లులు రాకా అయోమయంగా తయారైనదని వారు విమర్శించారు. చేసిన పనులకు బిల్లులు రాకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని బీఆర్ఎస్ పార్టీ నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ రాజు గౌడ్,బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు నర్సిరెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్ చారి,నరేందర్ గౌడ్,వెంకట్ రెడ్డి,సురేందర్ రెడ్డి,రాజప్ప, ఆనంతయ్య తోపాటు వివిద మండలాలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 5): మాజీ రాష్ట్రపతి, దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాములు, మాసాని వెంకటయ్య, పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష మాట్లాడుతూ భారత కీర్తి ప్రతిష్టతను ప్రపంచ స్థాయిలో నిల్పిన గొప్ప మహనీయుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించే ప్రతీ ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడేనని అభివర్ణించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతారన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న మార్పు లకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మెరుగుపర్చు కుంటూ విద్యార్థులకు బోధిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హకీం, జనార్ధన్, అతిఖ్, ప్రభాకర్, సంతోష్, శకుంతల, నాగేంద్రమ్మ, మేహెరాజ్‌బేగం, సన, ఫాతీమా, సునీత, అరుణ జ్యోతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



నవీన ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

# గురువుల స్థానం గొప్పది



.

దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)ః ప్రభుత్వ జూనియర్ కళాశాల దోమలో గురుపూజోత్సవం పురస్కరించుకొని కళాశాల నందు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్‌గా అధ్యాపకులుగా తరగతులు నిర్వహించడం జరిగింది. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ రూపా లక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్నో వృత్తులను తయారు చేసే ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైనది ఆ స్థానంలో ఉన్నందుకు గర్వకారణం అని ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించి భారత రాష్ట్రపతిగా ఎన్నికైన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శప్రాయంగా తీసుకుని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గా వ్యవహరించిన నిషాద్ మాట్లాడుతూ దీని ద్వారా తనకు కళాశాల నిర్వహణ కళాశాలలో తరగతులు ఉపాధ్యాయుల బోధనకు సంబంధించిన అనేక అంశాలు అర్థం చేసుకున్నాం అని తెలియజేసింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపల్ అధ్యాపక బృందాన్ని సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవ్యా నాయక్, సి .నవీన్, ఏస్ . నందిని, నవనీత అనూష, శిరీష, జునైద్, ప్రవీణ్ సి ఏచ్ .నవీన్,రామరాజు, డి .నందిని, ఎం . నందిని, లక్ష్మి సోబియా, నరేష్, ఏ. ఆదిత్య, ఆకాష్, హరికృష్ణ, తదితరులు అధ్యాపకులుగా వివిధ సబ్జెక్టులను బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బంధ్య, రాధా మధుసూదన్ శ్రీధర్ కుమార్ సువర్ణ సురేష్ హరికృష్ణ గోవింద చారి నాన్ టీచింగ్ స్టాఫ్ ఫరీద్ నరసింహులు గౌరమ్మ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైందని గురువుల పట్ల ప్రతి ఒక్కరు మర్యాద కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తాండూరులో ఘనంగా జరుపుకున్న మాణిక్ రావు జయంతి వేడుకలు

**● పెద్ద సంఖ్యాలో పాల్గొన్నా నేతలు**



మాణిక్ రావు జయంతి వేడుకల్లో పాల్గొన్న నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః తాండూరు పట్టణంలో గురువారం నాడు మాజీ మంత్రి,తెలంగాణ తొలి దశ ఉద్యమ కారుడు స్వర్గీయ మాణిక్ రావు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు పట్టణంలోని చించోల్లీ రోడ్ మార్గంలో ఉన్న మాణిక్ రావు విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాణిక్ రావు చేసినా సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాణిక్ రావు తనయుడు తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్ రమేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, డాక్టరు సంపత్ కుమార్, ధారసింగ్, రావిగౌడ్, ఉత్తమ చంద్, పురుషోత్తం రావు, ప్రభాకర్ గౌడ్, సిద్రాల శ్రీనివాస్, తో వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నేతలు పాల్గొన్నారు.

## తాండూర్ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**● అధ్యక్షులుగా సంగమేశ్వర్ ఎంపిక**



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః తాండూర్ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలోని కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు సంగమేశ్వర్ చారీ, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ చారీ,కార్యదర్శుల నరేందర్ ఆచారీ,జనరల్ కార్యదర్శిగా రాములు ఆచారి, కోశాధికారిగా కాలప్ప చారీ,కార్యవర్గ సభ్యు లుగా నగేష్ ఆచారి,కరీమ్ , మొయిన్,శేఖర్ చారీ సత్య నారాయణ చారీ,రహీమ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాండూర్ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగ చారీ,పులేందర్ చారి, ఇర్షద్ ,ఆంజనేయులు చారీ, లక్ష్మణ్ చారీ,విష్ణు చారీ,వెంకట్ చారీ,రఘు చారీ,ప్రభాకర్ చారీ లు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తున్నట్లు వివరించారు. దశలవారిగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. గురువారం నియోజకవర్గంలోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 1, 2, 3, 11, 12, 13, 14 వ వార్డులలో రూ.10.10 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయ్, కౌన్సిలర్లు బొల్లి యాదమ్మ, దార్గుపల్లి రేఖా యాదగిరి, దుర్గేష్ యాదవ్, శివారెడ్డి, కే.లక్ష్మి ప్రవళిక కిరణ్, గోపాల సునిత గణేష్, గున్నాల అమరేందర్‌రెడ్డి, విజేత ప్రశాంత్ యాదవ్, ఆదిత్యరెడ్డి, నరేష్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, డీఈ నర్సింహ్మారాజు, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరెళ్ల రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరు చేయాలి

–సింగల్ రోడ్డుతో నిత్యం ప్రమాదాలు –మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 5)ః చేవెళ్ల నుంచి ఊరెళ్లకు వెళ్లే రోడ్డు చిన్నగా ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డును వెడల్పు చేసి గ్రామస్థుల ఇబ్బందులను తొలగించాలని చేవెళ్ల మండల మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఊరెళ్ల గ్రామ ఎంపీటీసీ కర్నె శివప్రసాద్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఊరెళ్ల గ్రామానికి సింగల్ రోడ్డు ఉండడంతో విద్యార్థులు, గ్రామస్థులు, రైతులు, వ్యాపారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షకాలం కావడంతో ముందు నుంచి వాహనం వస్తే రోడ్డు దిగలేని పరిస్థితి ఉందని దీంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఇదే రోడ్డు మార్గంలో రెండు పాఠశాలలు ఉన్నాయని, సింగల్ రోడ్డు కావడంతో పాఠశాలలకు వచ్చే బస్సులతో మరింత ఇబ్బంది ఉందన్నారు. వాహనాల రద్దీ పెరగడంతో ప్రమాదాలు ఎక్కువ అయ్యాయని, ఇప్పటికి 5మంది ఈ రోడ్డుపై ప్రమాదాలు జరిగి చనిపోయారని తెలిపారు. రహదారులు, భవనాల నిర్మాణ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవ చూపి రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థుల తరపున కోరుతున్నట్లు తెలిపారు.

## వినాయక నవరాత్రులకు ఆహ్వానం..



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 05)ః మణికొండ మున్సిపల్‌లోని వినాయక నవరాత్రులను పురస్కరించుకొని వినాయక మండపాల దర్శనార్థం ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు కార్తీక్‌రెడ్డిని మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ నాయకులు ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సమస్యల గురించి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని, సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు నాయకులు ముందుండాలని పిలుపునిచ్చారు. సందర్భానుసారంగా మణికొండ బిఆర్‌ఎస్ అధ్యక్ష పదవికి సీతారాం దూళిపాళ ను నియమిస్తే బాగుంటుందని చెప్పగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం 8వ తేదిన పార్టీ సమావేశం నిర్వహించి అధ్యక్ష భాధ్యతలను కట్టబెడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, సినియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, యాలల కిరణ్, రాజేంద్రప్రసాద్, షేక్ ఆరిఫ్, రామసుబ్బారెడ్డి, శ్రీధర్‌గుప్తా, ప్రవీన్, రఫిక్, శివముదిరాజ్, తిరుపతి, ఎల్లస్వామి, కృపాకర్, మెనేష్, జైరామ్, సంగం ప్రశాంత్, చంద్రకాంత్, సాయి, జయరాం, విజయలక్ష్మి,సురేఖ, రేఖా, సింధూ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ప్రతిమలను పంచిన కౌన్సిలర్...




మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 05)ః వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మనికొండ మున్సిపల్‌లోని 8వ వార్డు కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్, అల్కాపూరి టౌన్‌షిప్ వివేకానంద పార్కు వద్ద పర్యావరణ హిత వినాయక ప్రతిమలను స్థానికులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాధ్యతాయుతంగా మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడడంతో ముందుండాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ఐకెపి సిబ్బందికి అవగాహన సమావేశం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): ఆమనగల్లు ఇందిరాక్రాంతిపథం కార్యాలయంలో గురువారం మండల మహిళాసమాఖ్య సమావేశం నిర్వహించారు. ఏపిఎం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నెలవారి సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వర్షాకాల నేపథ్యంలో ప్రజలకు అంటువ్యాధులు ధరిచేరకుండ నిలువరించడంలో గ్రామస్థాయి ఉద్యోగులతో పాటు ఐకెపి సిబ్బంది భాగస్థులు కావాలని సూచించారు. అంతేగాకుండ మొక్కల పెంపకం, పారిశుధ్య నిర్వాహణ,వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు ముఖ్యమంగా మహిళలకు అవగాహన కల్పించాలని ఐకెపి సిసిలు, విఓఏలు, గ్రామసమైఖ్య అధ్యక్షురాండ్లు, ఓబిలు ప్రత్యేక చొరవచూపాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపిఎమ్ శ్రీనివాస్‌రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు,వివిధ గ్రామాల సిసిలు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని మృతదేహం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 05): వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన కందుకూరు మండలంలో చోటు చేసుకుంది. లేమూరు గ్రామ పంచాయతీ కారోబార్ సుకుమార్ ఫిర్యాదు మేరకు, సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం లేమూర్ నుండి సరస్వతిగూడ వెళ్ళే దారి ఎడమ వైపున ఉన్న విఠల్‌రెడ్డి పొలంలో గుర్తుతెలియని మగవ్యక్తి మృతదేహం (50) 5.5 అడుగులు, చామన చాయ, లోదుస్తువులు తప్ప ఎటువంటి దుస్తులు లేకుండా విగతజీవిగా పడి ఉన్నట్లు సుకుమార్‌కు సమాచారం రాగా లేమూర్ గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి వె ళ్లి చూసి కందుకూరు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారని తెలిపారు. అట్టి ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పంపించి, దర్యాప్తు జరుపుతున్నామని సీఐ తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 05 ) : విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థిని విద్యార్థులకు ప్రదానోపాధ్యాయులుగా సాజిత్, ఉపాధ్యాయులు చక్కగా పాఠ్యాంశాలను భోధించారు. గురువారం కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాలలోని చిన్నారులు ఉపాధ్యాయులగా మెలిగి తోటి విద్యార్థులకు ప్రణాళిక బద్దంగా పాఠాలు భోధించారు. ప్రతి గురువు తన శిశువుకు భవిష్యత్తులో మార్గనిర్దేశకాన్ని చూపుతాడని ఉపాధ్యాయలు తెలిపారు. ఆచార్య దేవోభవ అని సూక్తి గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. అదేవిధంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలు వేసి వివాళులు అర్పించారు. ప్రతి వ్యక్తి తన భవిష్యత్తులో ఏదో ఒక లక్ష్యం ఎంచుకుని విజయ సాధించే ధిశగా విద్యార్థులు ముందుకు నడుచుకోవాలని ప్రదానోపాధ్యాయులు నవీన్‌కుమార్ వివరించారు. విద్యార్థిని విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రణయ, ఎమ్ఈఓ శివాని, డైరేక్టర్ నియాజ్, ఉపాధ్యాయులు పంబల్ల రీతిక,జి అక్షయ, వైష్ణవి, సిందుప్రియ, కృతిక, హర్షభవాని, జేబా, కీర్తన, కల్పన, సాయికృష్ణ, అబినవ్, నిఖిల్‌సాత్విక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## సీతారామాలయ నిర్మాణానికి రూ. 100116/–ల విరాళం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామంలో పునఃనిర్మితమవుతున్న సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఉప్పు దశరథరావు లక్షా నూటపదహారు రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం తన కుమారుడు, కోడలైన న్యాయవాది ప్రవీణ్‌కుమార్, సరిత దంపతులు విరాళంను గ్రామ తాజా మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయ పునఃనిర్మాణంలో తమవంతు సహకారంగా విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. సీతారామాంజనేయస్వామి ఆలయ పుఃఎరర్మాణానికి విరాళం అందజేసిన ఉప్పు దశరథరావు, కుటుంబీకులకు గ్రామస్థుల తరపున మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లుగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శ్రీనివాస్, తూముల మోహన్‌రావు, గజ్జె సత్యంగౌడ్ , గ్రామస్థులు పాల్గొన్నారు.

## పల్లేటి రోశయ్యకు తాజా మాజీ జడ్‌పిటిసి జి.పి.ఆర్ నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లేటి రోశయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి, కాంగ్రెస్ జిల్లా నేత గౌరవరం ప్రభాకర్‌రెడ్డి అప్పారెడ్డిపల్లి కి చేరుకొని మాజీ సర్పంచ్‌లు, స్థానిక నాయకులతో కలిసి రోశయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారుడు పల్లేటి మహేష్, కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించినవారిలో జి.పి.ఆర్ వెంట మాజీ సర్పంచ్‌లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్య, పల్లేటి పద్మయాదయ్య, స్థానిక నాయకులు సత్తిరెడ్డి, విజయవర్ధన్‌రెడ్డి, పల్లేటి నర్సింహ్మా, లింగయ్య, వెంకటయ్య, యాదయ్య, విఠ ల్‌రెడ్డి, పల్లేటి రమేష్, గ్రామస్థులు ఉన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలను అందించిన మున్సిపల్ చైర్మన్



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 5): కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి మట్టి వినాయక ప్రతిమలను అందించారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర డీజీపీ జితేందర్, హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఇంటలిజెన్స్ చీఫ్ బి.శివధర్‌రెడ్డి, హోమ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తలను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక ప్రతిమలను అందించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకుడినే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసిన వినాయకుడిని నిమజ్జనం చేసే నీళ్లు పూర్తిగా కలుషితం అవుతాయని, మట్టి వినాయకుడితో కాలుష్యం అనే ప్రశ్న ఉండదన్నారు. అందుకే మట్టి వినాయకుడిని పూజించడం పర్యావరణానికి శ్రేయస్కరం అన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి మాణిక్యరావు జయంతి

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి మల్కోడ్ మాణిక్‌రావు 2016 సెప్టెంబర్ 9న కన్నుమూశారని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్య నాగప్ప తెలిపారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. రెండుసార్లు ఎమ్మెల్సీగా గెలుప 14 ఏళ్ల పాటు వివిధ శాఖలకు మంత్రిగా బాధ్యతలు చేపట్టారు గుర్తు చేశారు తెలంగాణ తొలి ఉద్యమంలో కీలక పోషించి జైలుకు వెళ్లి వచ్చారు. పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, కొత్తలాపూర్ కోతి గోపాల్, బెల్కటూ ర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి తాండూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్, కరణ్ కోట్ యూత్ నాయకులు సుధాకర్ పూలమాలతో నివాళులు అర్పించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విద్యార్థులకు నోటు బుక్‌లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేత



టేకులగడ్డతండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 5):
బొంరాస్‌పేట్ మండల పరిధిలోని టేకులగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం యూత్‌ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు నోటు బుక్‌లు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు. ఈ సందర్భంగా టీవీవీ జిల్లా కన్వీనర్ గౌరారం గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు. అనంతరం రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, బుజ్జిబాయి, మంగ్లీబాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- నిమజ్జన వేడుకలపై ప్రత్యేక నిఘా ఎస్ఐ శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శంకర్

యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో శాంతి సమావేశం నిర్వహించారు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ శంకర్ సూచించారు. గురువారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఆధ్వర్యంలో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... సెప్టెంబరు ఏడు నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకునేలా చూడాలన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకుండా ప్రణాళికా ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేస్తాం అన్నారు. గణేష్ మండప నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరి ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. చవితి,నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. వినాయకులు ప్రతిష్టించే వారు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు మండపాల వద్ద డీజే,సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను త్వరగా తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. త్వరగా తరలిస్తేనే అందరు వినాయకులను చూస్తారని అన్నారు .శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే చర్య లు తప్పవన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉత్సవ సమితి రాజకీయ నేతలు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా జరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ. సంఘాల నాయకులు యువజన సంఘం ప్రజా సంఘాల నాయకులు తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురు శిష్య సంబంధంపవిత్రమైయిది

- బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులని ఘనంగా సన్మానించిన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాదె లక్ష్మి మహిపాల్




ఉపాధ్యాయులనిఘనంగా సన్మానించిన
అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాదె లక్ష్మి మహిపాల్

కుల్కచర్ల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): గురు శిష్య సంబంధంకూడా స్థిరమైనది,పవిత్రమైనదని అమ్మఆదర్శ పాఠశాలచైర్మన్ గాదెలక్ష్మి మహిపాల్ అన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో అహర్నిశలు శ్రమిస్తున్న గురువులందరికీ మాజీరాష్ట్రపతిడాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులని సన్మానించడ ఆనందంగాఉందని ఆమెతెలిపారు.మండల కేంద్రంలోనిబాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గాదెలక్ష్మి మహిపాల్ మాట్లాడుతూ... పుస్తకంలో పాఠాలే కాదు జీవితంలో నేర్వాల్సిన గుణపాఠాలు నేర్చుకోవాలంటేగురువువద్దకుచేరాలని ఏవృత్తికి లేని ఇతివృత్తం ఉపాధ్యాయ రంగానిది అనీఏ వ్యక్తికిలేనిశిష్య కోటి పరివృత్తం ఉపాధ్యాయునికి మాత్రమేసొంతం అని ఆమెఅన్నారు. లోకంలో తండ్రీకొడుకుల సంబంధం, అట్లాగే భార్యా భర్తల,తల్లీకొడుకుల సంబంధం వలె గురు శిష్య సంబంధంకూడా స్థిరమైనది, పవిత్రమైనదని గురువుశిష్యునికి విద్యాబుద్ధులను నేర్పించడమే కాకుండా అతడు తననుమించిపోయేంతగా అభివృద్ధి చెందాలని, ఆకాశమేహద్దుగా ఎదగాలని, చివరకుతానుకూడాశిష్యుని చేతిలో పరాజయంపొందేంతగాశిష్యుని శ్రేయస్సును గురువుకోరుకుంటాడుఅని ఆమెఅన్నారు. విద్యార్థినిలు భవిష్యత్తులో మంచిస్థానంలో ఉండి పాఠశాలకుగురువులకు పేరు ప్రఖ్యాతలుతీసుకు రావాలనిఆమెఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుచందర్,భక్తవత్సల్, కరుణశ్రీ, సుహాసిని, అకాడమిక్ ఎడ్యుకేటర్ నర్సింలు, వెంకట్ ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థినిలు తదితరులుపాల్గొన్నారు.

# శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



శ్రీనేతాజీ విద్యాభవన్ ఆవరణలో మొక్కలు
నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 5): మాజీ రాష్ట్రపతి, దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ జంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీ ఉపాధ్యాయ దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని, తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విజ్ఞానాన్ని అందించి తీర్చిదిద్దుతారని తెలిపారు. భారత కీర్తి ప్రతిష్టను ప్రపంచ స్థాయిలో నిల్పిన మహనీయుడు రాధాకృష్ణన్ అని కొనియాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఉపాధ్యాయుడికి ఉంది

- ఎస్ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం శుభపరిణామం అని ఎస్ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్ అన్నారు. టీచర్స్ డే ను పురస్కరించుకొని గురువారం వికారాబాద్ పట్టణంలోని న్యూ నాగార్జున హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల యాజమాన్య సభ్యులు ఎస్ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధ్యాయుల యొక్క విశిష్టతను, గురుశిష్యుల సంబంధాన్ని గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.శైలశ్రీ, డైరెక్టర్లు విజేందర్ రెడ్డి, బాబురావు, రవి కుమార్, లాలూ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటమునిగిన పంటలు... నష్టాల్లో రైతులు

## నష్టపరిహారం చెల్లించాలి పి.సాయన్న



నీట మునిగిన పత్తి పంట

మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్05)గత వారం రోజులుగా ఎడతెలరపి లేకుండా కురిసినా వర్షాలకు పంటలు నీట మునిగి రైతులు తీవ్రనష్టాలను చవిచూశారనీ వ్యవసాయ అధికారులు ప్రతి రైతుపంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వసాహాయంఅందేలా చూడాలనీ మర్పల్లి మార్కెట్‌కమిటి మాజీచైర్మన్ పి.సాయన్నముదిరాజ్ పేర్కోన్నాడు.మర్పల్లి మండలంలో పత్తి ,మొక్కజొన్న, పెసర,మినుము,మొదలగడు పంటలు నీటమునిగి రైతులు లక్షలాది రూపాయలు నష్టపోయారనీ ఆయన తెలిపారు.గత సంవత్సరం సైతం నిజమైనా రైతుకు నష్టపరిహారం రాలేదు కాని నకిలి రైతులకునష్టపరిహారం వచ్చిందనీ ఆయన ఆవేధన వ్యక్తం చేస్తూన్నారు.వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతకు న్యాం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారురైతులు పెట్టుబడి పెట్టి లక్షలాది రూపాయలు నష్టపోయినా ప్రభూత్వం 10 వేలు ఆర్థిక సహాయం ఇస్తామనడం ఆడబ్బులైనా నిజమైనారైతులకు వచ్చేలా కృషిచేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.ఇన్‌ఫుడ్‌సబ్సీడి ఇవ్వాలిసాయన్న. వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారంతోపాటు ఇన్‌ఫుడ్ సబ్సీడి అందజేయాలనీ మర్కేట్ కమిటి మాజీ చైర్మన్ పి.సాయన్నముధిరాజ్ డిమాండ్ చేశారు ఇన్‌ఫుడ్ సబ్సీడి కింద ఎరువులు,విత్తానాలతో పాటుతక్షన ఆర్థిక సహాయం చేస్తే రైతులకు రబీలో పంటలు విత్తుకోవడానికి మెలు జరుగుతుందనీ ఆయన పేర్కోన్నారు. రైతులకు ఎంత చేసినా తీరని న్యామనీ గ్రెడ్ వారిగా విభజించి పూర్తిగ నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం పెంచాలనీ ఆయన డిమాండ్ చేశారు.

# ఇందిరా మహిళా శక్తి పథకాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

● కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): ఇందిరా మహిళ శక్తి పథకాలను నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను సాధించి లబ్దిదారులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకవాలని జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖాధికారులను మేడ్చేల్ మల్కాజి గిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న 12 అంశాల పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా మహిళా సంఘాల సభ్యులు, సాధారణ పెట్టుబడి సమూహాలు, సూక్ష్మ సంస్థలు ద్వారా 7 కొత్తయూనిట్లైన బ్యూటిషియన్, మైక్ అండ్ లైటింగ్, డెకరేషన్, ఫుడ్ క్యాంటీన్, ఫోటోగ్రఫి, ఈవెంట్ మేనేజ్మెంట్, కన్స్టక్షన్ యూనిట్ల టార్గట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈయూనిట్లను కలిపి గ్రూపులుగా ఏర్పాటు చేసి గ్రూప్ టార్గెట్లను పూర్తి చేయాలన్నారు. వీటిలో ఫుడ్ క్యాంటీన్లకు స్థలం సమస్య ఉన్నట్లయితే మోబైల్ ఫుడ్ కోర్టులను తీసుకోవాలన్నారు.ఈ పనులన్నింటిని నవంబరు చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ అధికారి సాంబశివరావు, మెప్మా పిడి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న.. కలెక్టర్ గౌతం,పాల్గొన్న అధికారులు.

# బీజేపీ పార్టీపై ప్రజలకు విశ్వాసం ఉంది

★ బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమ్‌రాజ్ యాదవ్

★ ప్రధాని మోడీ కృషితోనే అభివృద్ధి

★ మన్నాన్ పల్లి బీజేపీ సభ్యత్వం కార్యక్రమం




మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు05): బీజేపీ పార్టీ పట్ల ప్రతి ఒక్కరికి విశ్వాసం ఉందని , దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి పట్టుదలతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిదని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్‌రాజ్ యాదవ్ అన్నారు. గురువారం మండల లోని మాన్నాన్‌పల్లి ఎక్స్‌రోడ్డులో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రేమ్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభావంతో ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధానమంత్రి అయ్యారని అన్నారు.అందుకే మోడీ నాయకత్వాన్ని బలపర్చులని తెలిపారు.గతంలో వేలాది గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేదని, దినదయాళ పథకంతో ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారని అన్నారు.మహిళాల ఆత్మ గౌరవం కాపాడేదుంకు ఇంటింటికి మరుగు దొడ్లు నిర్మించిన ఘనత మోడీకే దక్కిందని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు చేశారని, శ్రీరామ మందిరం సమస్యను పరిష్కరించారని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలపైన దిశ నిర్దేశం చేసారు,భారతీయ జనతా పార్టీ , దేశ ఇతం కోసం బిజెపి సిద్ధాంతం, జాతీయ స్థాయిలో 2024,సెప్టెంబర్ 02న ప్రధాని నరేంద్ర మోదీతో సభ్యత్వం తో ప్రారంభించారు, సభ్యత్వం నమోదు అనేది లోక సభ ఎన్నికల తరువాత ప్రజలకు వద్దకు చేరుకునే పెద్ద కార్యక్రమం, పార్టీ రాజ్యాంగం ప్రకారం ప్రతి 6సంవత్సరాలకు ఒక్కసారి, సభ్యత్వం రినివాల్ చేసుకుంటూ, కొత్త సభ్యులను చేర్చుకుంటారు, ఆసక్తి ఉన్న వ్యక్తులను ప్రాథమిక సభ్యత్వం తీసుకునే విధంగా ప్రతి కార్యకర్త కృషి చెయాలని అన్నారు.సభ్యత్వం కార్యక్రమం ఇంచార్జి అయిల్లా యాదయ్య గౌడ్ మాట్లాడుతు ప్రస్తుత ప్రతి బూత్ నుండి 200 మంది ని సభ్యులను సభ్యత్వం అయ్యేవిధంగా కృషి చెయాలని అన్నారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యదీష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్,గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు దేశ్య నాయకులు ,కాసాని శ్రీనివాస్ గౌడ్,కే,నందీశ్వర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అదిలక్ష్మీ, నాయకులు మంత్రి ముత్యం, కే సామయ్య, బుగ్గని శంకర్,డి సుదర్శన్ మనోహర్, జైతారం శ్రీధర్ రెడ్డి,, గోపాల్,, కే, రమేష్,, బి,రఘు బీజేవైఎం, శక్తి కేంద్రం ఇంచార్జులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# చిలుక వాగుపై వెలసిన కబ్జాలను వెంటనే తొలగించాలి

● ఎన్నో అనర్థాలు జరుగుతున్న చర్యలు లేవు

● కలెక్టర్ కు పిర్యాదు చేసిన బీజేపీ నేతలు



కలెక్టర్‌కు పిర్యాదు చెస్తున్న బిజెపి పార్టీ నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): తాండూరు టౌన్ కు అనుకోని ఉన్నా చిలుక వాగు పై వెలసిన అక్రమ కబ్జాలను వెంటనే తొలగించాలి అని తాండూరు కు చెందిన బీజేపీ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన వికారాబాద్ కు చేరుకొని కలెక్టర్ ప్రతీక్ జైన్ కు పిర్యాదు చేశారు ఎంతో ప్రసిద్ధి గాంచిన చిలుక వాగు చుట్టూ ఎక్కడ బడితే అక్కడ కొందరు కబ్జాలు చెసి ఇళ్ల నిర్మాణం చేయడంతో పై నుండి వచ్చే నీరు సాఫీగా వెళ్ళడం లేదు అని అన్నారు. దీంతో చిలుక వాగు పక్కలొ ఉన్న దాదాపుగా ఐదు వార్డు లు జలదిగ్బంధలో కి వెళ్ళుతున్నాయని వర్షాలు పడినప్పుడల్ల ఈ పరిస్థితి వస్తుంది అని వారు పేర్కొన్నారు కొందరు నేతలు, రియల్టర్లు , కబ్జాలు చేశారు అని అన్నారు. చిలుక వాగు లో రాజకీయ జోక్యం లేకుండా అటు ఇటు మార్చకుండా సహజసిద్ధంగా అభివృద్ధి చేయాలి అని బీజేపీ నేతలు కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కి చెందిన రాష్ట కార్యవర్గ సభ్యులుఉప్పరీ రమేష్ కుమార్, నేతలు కృష్ణ ముదిరాజ్, లలిత, సాహు శ్రీలత, రజినీ కాంత్, మల్లేశం, బాలప్ప, లావణ్య,కిరణ్ బద్రు,తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలకు కూలిన ఇల్లు

● ఉద్యమకారుడికి ఆర్డిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి చేయూత



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): తెలంగాణా వ్యాప్తంగా అకాల వర్షాలతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పెద్దేముల్ మండలం బండపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ తాండూరు ఉద్యమ టైగర్ కేశవ్ ఇల్లు అకాల వర్షాలతో కూలిపోవడంతో బాదాకరం అన్నారు ఇల్లు కూలిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.ఈ విషయాన్ని వారి ఉద్యమ మిత్ర బృందం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తెలియజేయగా ఆర్డిఓఎల్ శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జిల్లాని వాజిద్, సంజయ్ గౌడ్పుర్యద రామకృష్ణ ఆర్థిక సాయం అందజేశారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

● కరణ్ కోట్ ఎస్ఐ వెల్లడి



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్ చేసిన పోలీసులు

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):

కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్రమంగా ఉస్కా తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్ చేయడం జరిగిందని కరణ్ కోర్ట్ ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాలు గోపన్‌పల్లి నుండి కరన్‌కోట్ గ్రామానికి అక్రమంగా ఇలాంటి అనుమతులు లేకుండా (టాక్టర్ టి ఆర్ నెంబర్ పైనే) ఇసుక ట్రాక్టర్‌ని ట్రాక్టర్ డ్రైవర్ తలారి నగేష్ డాక్టర్లు సీజ్ చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ట్రాక్టర్ యజమాని ఎండీ సామిర్ రెస్ట్ చేస్తామని పేర్కొన్నారు.

# ప్రతిభ భారతి పాఠశాలలో స్వయం పరిపాలన



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్05)సంఘంలో ఉపాధ్యా వృత్తి అతి గౌరవ ప్రదమైనదనీ ఉపాధ్యాయులు సమాజంలో మంచిని పెంపొందించినప్పుడే ప్రతి పౌరుడుబాధ్యతగల పౌరుడిగా ఎదుగుతాడనీ అప్పుడే తల్లి ,తండ్రులతో పాటు గ్రామానికిదేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు వస్తాయనీ పాఠవాల డైరక్టర్ మల్లేశ్‌కుమార్ పేర్కోన్నాడు.మర్పల్లి మండల కేంధ్రంలో సెప్టెంబర్05న ఉపాధ్యా దినోత్సవం సందర్భంగా పాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒతెల్ల కాగితం లాంటి వారని దానిపై ఏ బొమ్మ గీస్తే ఆమోమ్మలా విద్యార్థులు తమారు అవుతారనీ పిల్లు దువుని ప్రతిరూపాలనీవారి తీర్చి దిద్దెది ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమేననీ ఆయన సూచించారు. టీచర్లు మంజుల విజయ,శకుంతల, శిరీష,ఫాతిమలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు జీవితమంతా విద్యార్తులేననీ తము నేర్చుకుంటూ విద్యార్థుల తెలుపుతూ వారిని చైతన్యం చేయడమే తమ వంతనీ,తల్లి దండ్రులు సైతం తమ పిల్ల లపట్ల కొంత శ్రద్ధవయించిన నాడే విద్యార్థులు ఉన్నత పౌరులుగా జీవితంలో రానిస్తారనీ అన్నారునేడు స్మర్ట్‌ఫోను ఎంతో మంచి ఫలితాలను ఇస్తున్న చిన్న పిల్ల పట్ల ఎంతో బయంంకంరంగా మారుతుందనీత ఫోను ప్లిల్ల ల చెతికిచ్చి బోజనం పెట్టడం విఛారకరమనీ వారుతెలిపారు.దయచేసి తల్లి దండ్రులు చిన్న పిల్ల చేతికి ఫోన్లు ఇవ్వవద్దనీ వారు తెలిపారు. సమావేశంలో ప్రధానోపాధ్యా యులు పి.రాములు, ఉపాధ్యాయులు నాగలింగం,శ ారదశోభరాణి,గీత, జ్యోతిలతో పాటు కొత్తగా అయిన విద్యార్థిని ఉపాధ్యాయులు పాల్గోన్నారు.




# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బొడుప్పల్ శాఖ కన్వీనర్‌గా జడిగే సుధాకర్ ఎన్నిక



మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బొడుప్పల్ శాఖ కన్వీనర్ గా జడిగే సుధాకర్ ఎన్నికైనట్లు 19వ డివిజన్ కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి, ఉత్సవ సమితి సలహాదారు గోనె శ్రీనివాస్ తెలిపారు. ఉత్సవ సమితి కన్వీనర్ జడిగే సుధాకర్ మాట్లాడుతూ మండపాల నిర్వహికులకు పోలీస్ శాఖ విద్యుత్ శాఖ వారు మండపాల నిర్వహికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వారికి సహకరించాలని కోరారు. ఏదైనా ఇబ్బదులు వస్తే తాను ముందువరుసలో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో సిల్వేరు శంకర్, మాజి కన్వీనర్ వెంకట చారి, బజార్ కిరణ్ గౌడ్, జక్క ప్రవీణ్, ఉత్సవ సమితి సభ్యులు దొంతి నవీన్, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై ఆవు మృతి

- మృతి చెందిన ఆవు విలువ రూ. 45 వేలు
- ప్రభుత్వం తమను ఆదుకోవాలంటున్న రైతు



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః మండలం పరిధిలోని జుంటుపల్లి విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందిన సంఘటన జుంటుపల్లి ప్రాజెక్టు దగ్గర గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం జుంటుపల్లి గ్రామనికి బలిజ ఈరన్న ఆవు వ్యవసాయం తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి మేస్తోంది. ఈ క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆవు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది, దాని విలువ రూ. 45వేలు ఉంటుందని అన్నారు,తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జుంటుపల్లి ఆసుపత్రి వెటర్నరీ ఏహెచ్ నారాయణ పరిశీలించారు. గ్రామస్తులు గొల్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలి



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)ః పోషకాహారం మహోత్సవాల్లో భాగంగా దోమ మండల పరిధిలోని గుముడాల్, బుద్దులాపూర్ హుస్సేన్ నాయక్ తండాలో పోషకాహార మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందాలను ఉద్దేశంతో అంగన్వాడీల్లో పోషకాహారాన్ని అందజేయడం జరుగుతుందని సిడిపిఓ మెహరున్నిసా అన్నారు. పోషకాహార మహోత్సవాలు కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉజ్వల రాణి, జగనమ్మ, ఇంద్రా, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మారోని బాయ్, అంగన్వాడీ టీచర్లు, రాజేశ్వరి,ఎ ంంజుల, పద్మ, రుక్మిణీ,శాంతి గ్రామంలోని బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు ముసాయిదా ఓటరు జాబితా సిద్ధం

- ఎంపీడీవో విశ్వప్రసాద్ వెల్లడి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)ః పంచాయతీ ఎన్నికల దృష్ట్యా తాండూరు మండలం 33 గ్రామపంచాయతీల ఓటరు జాబితాను సిద్ధం చేసి జిల్లా పంచాయతీ అధికారులకు ఆన్లైన్ ద్వారా పంపించినట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ పేర్కొన్నారు. తాండూరు మండల పరిధిలోని 50 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన 292 వార్డులను సంబంధించిన ముసాయిదా జాబితాను పంచాయతీ కార్యదర్శుల సమగ్ర సర్వే ఆన్లైన్లో పొందుపరచి ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ఒకే కుటుంబంలో గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా జాబితాను తయారు చేసినట్లు పేర్కొన్నారు. మహిళలు, పురుషులు, ఇతర ఓటర్లను గుర్తించి ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 28 ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఓటరు జాబితాను వార్డులలో, పంచాయతీల్లో ప్రచురిం చాలని పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టమైన జాబితాను అధికారులు సమన్వయంతో పనిచేసినరని పేర్కొన్నారు.



# పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ శివారులో ఏకశిలా పర్వతంపై కొలువైవున్న ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం పాంబండ శ్రీ రామలిగేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరిగిన చిన్న జాతరలో 2,85,320 రూపాయల ఆదాయం భక్తులు కానుకల రూపంలో హుండీలో వేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జి. సుధాకర్ తెలిపారు. గురువారం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో దేవాలయ పర్యవేక్షకులు మధుబాబు, ఆలయ కమిటీ చైర్మన్ జి.నర్సమ్మ రాములు పర్యవేక్షణలో హుండీ లెక్కింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,కో ఆప్షన్ సభ్యుడు అర్చకులు దశరథం, పాండు శర్మ,ఆలయ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ తోనే విజయం సాధ్యం

- పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తనూజ



మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః ప్రతిభతోనే విజయం సాధ్యమవు తుందని పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తనూజ అన్నారు. ఈ మేరకు పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ విద్యార్థులు. ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 1వ తేదీ వరకు రాయచోటిలో దక్షిణ భారత స్థాయి సెకండ్ సౌత్ జోన్ టార్గెట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ జట్టులో పల్లవి మోడల్ స్కూల్, బోడుప్పల్ విద్యార్థులు విక్రాంత్, యశ్ వర్ధన్‌లు జట్టులకు ప్రాతినిధ్యం వహించి విజయకేతనం ఎగురవేశారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ తనూజ విద్యార్థులను, కోచ్ పద్మను అభినందించారు.

# సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు



రెయిన్ బో పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 5):
సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్‌యాదవ్ అన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమద్, రాములు, పార్వతీ, స్వరూప, శ్రీవాణి, కవిత, యాదమ్మ, నవనీత, అపర్ణ, సన, సమ్రీన్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దుద్యాల మండల కేంద్రంలో నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, రఘు, జయశ్రీ, పద్మ, అన్వర్, సాగరిక పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మహర్దశ

★ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి దాతలతో ఎమ్మెల్యే వీర్లపల్లి సమావేశం ★చందాల రూపంలో 25 లక్షల రూపాయల వసూలు

★రూ.5 లక్షలు ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి శ్యామ్‌సుందర్‌రెడ్డి రూ. 5లక్షలు, కాశీనాథ్‌రెడ్డి 5లక్షల విరాళం

★జర్నలిస్టులు,ప్రముఖులు, నాయకుల నుండి వెల్లువెత్తుతున్న విరాళాలు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి చొరవతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మహర్దశ చేకూరనుంది. ఈ మేరకు కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తాను చదివిన ప్రభుత్వ కళాశాలను అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు నడుంబిగించి దాతలు, స్థానిక నాయకులు, పూర్వవిద్యార్థులు, మాజీ ప్రజాప్రతినిధులతో గురువారం సమావేం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏకంగా 25 లక్షల రూపాయలు విరాళాల రూపంలో వసూలు కావడం విశేషం. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డిలు 5 లక్షల చొప్పున 15లక్షల రూపాయల విరాళాలు ప్రకటించడంతో పాటు కళాశాల నిర్మాణం జరిగే వరకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులను సత్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనంతరం కళాశాలలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో కళాశాల అభివృద్ధికి తాము చేయబోయే కార్యక్రమానికి విరాళాలు ఇవ్వవలసిందిగా హాజరైన నేతలను కోరారు. దీంతో నేతలు ఎం.డి ఖాదర్ గోరి, మహ్మద్ ఇబ్రహీం తదితరులు లక్ష రూపాయలు ప్రకటించగా, 500 రూపాయలతో మొదలుపెట్టి 20వేల వరకు చాలామంది నాయకులు విరాళాలు ప్రకటించారు. దీంతో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను తీర్చిదిద్దే దిశగా తొలి అడుగు పడింది. దాతల ఔదార్యంపై వీర్లపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర రంగాలలో ఉన్న పెద్దలతో విడతల వారీగా సమావేశం ఏర్పాటు చేసి వారి ద్వారా విరాళాలు సేకరించి కళాశాలను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు. ఈకళాశాల నిర్మాణానికి సంబంధించి గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో ఒక మోడల్ కాలేజీగా ఈ కళాశాలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అయితే కళాశాలలో ప్రస్తుతం సత్వరమే పరిష్కరించాల్సిన సమస్యల గురించి ప్రిన్సిపల్ తనకు వివరించారని ఆ సమస్యలను వెంటనే నెరవేరిచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కళాశాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ నిధుల కోసం పెట్టుకుంటే జాప్యం జరుగుతుందని, అందుకే పూర్వ విద్యార్థులందరినీ ఏకం చేసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రతివారం ఓ సమావేశం నిర్వహించడం ద్వారా ముందుకు వెళ్తామని అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు ఇందులో సభ్యులుగా ఉంటారని వీర్లపల్లి వివరించారు. కళాశాలకు సంబంధించి మోడల్ కూడా తయారు చేశామని, ఆర్కిటెక్ పరిశీలన తర్వాత ఎక్కడ నిర్మించాలి, ఎలా నిర్మించాలి అన్నది ఆలోచిస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులలోనూ రాజీ లేకుండా కళాశాల నిర్మాణాన్ని చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని, ముఖ్యమైన కళాశాల అభివృద్ధి కమిటీలను కూడా నియమిస్తున్నట్టు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు అన్ని సంఘాలు మేధావులు తదితరులతో కమిటీలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అదేవిధంగా కళాశాల నిర్మాణంలో సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా 21 వేలు, ఏబీఎన్ చందు 5116, రంగనాథ్ 500, ఇలియాస్ 5116 రూపాయలను విరాళాలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత తాంద్ర కాశినాథ్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసిలు, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, విశాల శ్రావణ్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, హరినాథ్ రెడ్డి, చెన్నయ్య, ఆగిర్ రవికుమార్ గుప్తా, సరాపు జగదీష్, చెంది తిరుపతి రెడ్డి, రఘు, ముబారక్ ఖాన్, రామారావు, బస్వం, మహమ్మద్ ఇబ్రహీం, ఖాదర్ గోరి, పురుషోత్తం రెడ్డి, సురేష్ రెడ్డి, అందేమోహన్, సయ్యద్ ఖదీర్, చంద్రశేఖర్, జమ్రుత్ ఖాన్, జంగారి రవి, లింగారెడ్డి గూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తొండుపల్లి బొందలగడ్డను కబ్జాచేసి హోల్డింగులు వేస్తున్నారు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి బొందలగడ్డ స్థలంలో వాణిజ్య ప్రకటనల హోల్డింగులకు కబ్జాచేసి భారీ నిర్మాణాలకు పూనుకుంటున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు ఈ చర్యను వ్యతిరేకిస్తు అడ్డుకున్నారు. ఈ తతంగంలో ఒక కూన్సిలర్ చేవాటముందని స్థానిక ప్రజలు అంటున్నారు. చిట్టచివరకు మనకు మిగిలేది బొందలగడ్డలో ఆరడుగుల స్థలాన్నికూడ ఆక్రమిస్తున్నారు ఇది మానవుని నాశనానికి పరాకాష్టమనే చెప్పాలని ప్రజలంటున్నారు. వె ంటనే మున్సిపల్ కమీష్నర్ పట్టించుకుని ఈ దుస్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి తొండుపల్లి బొందలగడ్డను కాపాడాని ఫిర్యాదు సమర్పించారు. ఎట్టి పరిస్థితిలో ఈ హోల్డింగులు ఇక్కడ ఏర్పటు చేయకూడదని తెగేసి వృతిరేకిస్తున్నారు తొండుపల్లి గ్రామ ప్రజలు.

## ఘాన్సిమియగూడ గ్రామపంచాయతీగానే వుండాలి : చిల్కమర్రి మహేందర్





శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : శంషాబాద్ మండల పరిధిలోని ఘాన్సిమియగూడ గ్రామాన్ని శంషాబాద్ మునప్సిపాలిటీలో విలీనం చేస్తామని వస్తున్న వార్తలపై ఆ గ్రామ ప్రజలు తీవ్ర అసహనంతో వున్నారు. గ్రామ సెకరెటరీ ఎవ్వనీ సంప్రదించకుండ గ్రామ పంచాయతీని పన్సిపాలిటీలో వీలీనం చేయ్యాలని ఎకపక్షంగా ఎలా నిర్ణయం తీసుకుంటారని వ్యతిరేకిస్తు గ్రామ సెకరెటరీపై పై అధికారిక ఫిర్యదు సమర్పించారు. ఈ విలీన ప్రక్రియను వెంటనే నిలిపివేసి గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని స్థానిన ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిల్కమర్రి మహేందర్, ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ జగన్‌గౌడ్, మల్లేశ్ గౌడ్, ఇమ్రాన్, ఎల్లమ్మ టెంపుల్ మాజీ చైర్మన్ రాంనాథ్, వార్డు సభ్యులు రవీందర్, కిట్టు, శ్రీనివాస్, నరేష్, చంద్రయ్య, లింగయ్య, నందు, వెంకటేష్, సురేష్, రాజు, బాబు, లాలప్ప, రాజు, చాంద్ పాషా, రమేష్, బన్ని, గఫార్, హబీబ్, అశోక్ తదితరలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్ధిక సహాయం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 05): కందుకూరు మండలం నేదునూరులో ఇటీవల మరణించిన పొలమోని రాజు కుటుంబానికి రూ.5 వేలు, బొర్ర అచ్చమ్మ కుటుంబానికి రూ. 2 వేలు రూపాయలను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్‌లు కలిసి ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలోని 8 వ వార్డు ఎస్సీ కాలనీలోని అండర్ డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సొంత డబ్బులతో సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. వారి వెంట సీనియర్ నాయకులు వరికుప్పల బాబు,అంకగళ్ళ దర్శన్, కుక్క మహేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):పులి గుట్ట అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని లక్ష్మీగూడ ప్రజలు కోరారు. హిందువులు పవిత్రంగా పూజించుకునే అమ్మవారి విగ్రహాన్ని కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుండగులు పులిగుట్ట అమ్మవారి గుడిలో చొరబడి విగ్రహాన్ని ధ్వంసం చేసి, గల్ల పగలగొట్టి నగదును దోచుకెళ్లారు. ఈ ఘటనపై ఆలయానికి వచ్చిన భక్తులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హిందూ దేవి, దేవతల ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిరక్షించాలని కోరుతున్నారు లక్ష్మీగూడా ప్రజలు. అమ్మవారి విగ్రహం ధ్వంసం పై స్థానిక ప్రజలు, భక్తులు ఇది దొంగల పన,లేక వేరే మతస్తులు ఎవరైనా కావాలని చేశారా అనే దానిపై విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో హిందూ దేవి,దేవతల విగ్రహాల పట్ల రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లక్ష్మీగూడా ప్రజలు.



## పర్మిషన్ ఒకటైతే... నిర్మాణ బహుళ అంతస్తులు

★అవధులు దాటుతున్న అధికారులు రాజకీయ నాయకుల అవినీతి

★టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడరు..



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 05): మీర్పేట్ కార్పొరేషన్ లో పర్మిషన్ ఒకటైతే నిర్మాణంలో బహుళ అంతస్తులు...అధికారులు రాజకీయ నాయకుల అవినీతి అవధులు దాటుతున్నాయి అనడానికి మీర్పేట్ చారిత్రాత్మకమైన బురుజు వద్ద జరుగుతున్న నిర్మాణాలే నిదర్శనం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అధికారుల అవినీతి హద్దు దాటి పోతుంది అని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొంతమంది బడాబాబులు రాజకీయ నాయకుల అండ చూసుకొని అధికారులతో కుమ్మక్కై, ఇష్టా రీతిలో నిర్మాణాలు కొనసాగిస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. సందిట్లో సడే మియా అన్నట్లుగా ప్రభుత్వ అధికారులు హద్దులు దాటి అనుమతులు ఇస్తూ ఆకాశ హర్మ్యాయాలు అనుమతులు ఇవ్వడం ఇష్టా రీతిన సాగుతున్నది. ఒకవైపు భాగ్యనగరంలో హైడ్రా ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో, కొనసాగుతున్న నిర్మాణాలను తొలగిస్తుండగా అధికారులు రాజకీయ నాయకుల అండతో నిర్మాణం అవుతున్న బహుళ అంతస్తుల భవనాలు కనిపించడం లేదా... అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు....? 2 జీ తో అనుమతి తీసుకొని ఐదు నుంచి 6 అంతస్థుల నిర్మాణాలు చేస్తూ యదేచ్ఛ గా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇకనైనా పై స్థాయి అధికారులు స్థానిక అధికారులపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తారని స్థానికులు పలువురు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ రూ.40వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): కడ్తాల్ తాజామాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన కుమారుడిపేరిట నెలకొల్పిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8మంది మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున మొత్తం 40వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కడ్తాల్ గ్రామపంచాయతీకి చెందిన సిద్దిగారి జంగయ్య, మంకీ రాములు, సుధ జంగమ్మ, బాలాచారి, గొంగల వెంకటమ్మ, బాలమణి, గాన్గుమర్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలో కానుగు భావితండకు చెందిన నేనావత్ అనిత కుటుంబ సభ్యులను ఆయన గురువారం పరామర్శించి ఆ కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టరాంపల్లి గ్రామానికి చెందిన ఏదుల నారయ్య కుటుంబానికి 5వేల, రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ , శారద పాండు, మార్కెట్‌కమిటి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, బిఆర్ఎస్ నాయకులు జోగు వీరయ్య, స్థానిక నాయకులు నర్సింహ్మా, లక్ష్మణాచారి, మల్లయ్య, శ్రీను, కృష్ణ, శ్రీకాంత్, శ్రీను, పాండు, మల్లేష్, సురేష్, మహేష్, అంజి, రాజు, చందర్, కృష్ణయ్య , నర్సింహ్మా గౌడ్, రాజు, రమేష్, రాఘవచారి, కృష్ణ, లక్ష్మణ్, రూప్‌సింగ్, వినోద్, వెంకటేష్ పాల్గొన్నారు.

## సమాజంను జ్ఞానవంతులుగా

# తీర్చిదిద్దేది ఒక గురువే

### కీసర ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన బెలిదె రమేష్ గుప్త దంపతులు




కీసర,మేజర్ న్యూస్:సమాజంను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువు కృషి వెలకట్టలేనిదని కీసర మాజీ ఎంపీటీసీ బెలిదె రమేష్ గుప్త దంపతులు పేర్కొన్నారు. విద్య బుద్ధులు నేర్పే గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును టీచర్స్ డే గా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశం మొత్తం జరుపుకుంటుందన్నారు.ఈ మేరకు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కీసరలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు బెలిదె రమేష్ గుప్త-వసంత దంపతులు వేడుకలను నిర్వహించారు. ఇసిఐఎల్ వరుణ్ మోటార్స్ యాజమాన్యంతో పాటు ,అధికార ప్రతినిధులు హాజరై డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి. శశిధర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె. రవిచంద్రశేఖర్, ఎస్.టి యు జిల్లా బాద్యులు బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ సిటిజన్స్ మూకుమ్మడి జన్మదిన వేడుకలు



కీసర,మేజర్ న్యూస్(సెప్టెంబర్, 05:

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నాగారం, దమ్మాయి గూడకు చెందిన కొంతమంది వయోవృద్ధులకు, ఈ నెలలో పుట్టినరోజు వేడుకలు జరుపుకునే వారందరికీ ఘనంగా జన్మదిన వేడుకులు జరుపుకున్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని సీనియర్ సిటీజన్ ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ ను ఆహ్వానించి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, టి.కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి, బి.బానయ్య గారి ఆధ్వర్యంలో వెల్ఫేర్ అసోసియేషన్ పాలకమండలి సభ్యులు వివిధ కాలనీల వృద్దులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ... ఈ రోజు మీ అందరిని చూస్తుంటే మీ శరీరానికి మాత్రమే వృద్ధాప్యం వచ్చింది కానీ మీ ఆలోచన విధానాలు మరియు మీ మనసులు ఒక కుర్రకారులాగా పరుగులు తీస్తున్నట్టుగా ఉంది అంటూ...తన జీవితంలో ఉపయోగకరమైన అనుభవాలతో కూడిన పలువురి జీవిత సత్యాలను బోదించడం జరిగినది, అదే విదంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అక్కడున్నటువంటి ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.



## కీసర మండలోని గ్రామ పంచాయతీలను

# యధావిధిగా కొన సాగించాలి

కీసర,మేజర్ న్యూస్(సెప్టెంబర్,05):కీసర మండలంలోని ఔటర్ లోపల బయట ఉన్న గ్రామాలను యధావిధిగా గ్రామపంచాయతీ లు గా కొనసాగించాలని ,మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాంపల్లి దాయరా గ్రామ మాజీ వార్డ్ సభ్యుడు ముక్క మహేందర్ వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇటీవల గ్రామ పంచాయతీ లలో అధికారులు గ్రామ సభలు నిర్వహించగా మెజారిటీ ప్రజలు గ్రామ పంచాయతీ లుగా కొనసాగించాలని తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.రాంపల్లి దాయరా గ్రామం లో సర్పంచ్ పదవి ఎస్ సి రిజర్వేషన్ ఉన్నందున కొందరు వ్యక్తులు స్వార్థం తో గ్రామాన్ని మున్సిపాలిటీ చేసేందుకు అధికారులతో కలిసి గ్రామాన్ని మున్సిపాలిటీ లో చేసేందుకు ప్రయతినిస్తున్నారని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ లు యధా విధిగా ఇటీవల కీసర మండల కేంద్రం లో అఖిల పక్షం నేతలతో కలిసి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలుపడం జరిగిందన్నారు.కీసర మండలం లోని ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీ లను యధావిధిగా కొనసాగించాలని కోరారు.కార్యక్రమంలో రాంపల్లి దాయర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే

# క్రిమినల్ కేసులు నమోదు

### దేవరయాంజాల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన గోదాములను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు




శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05) :ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను చేపడితే సహించేది లేదని వాటిని కూల్చివేసి అక్రమార్కులపై క్రిమినల్ వేటు వేస్తామని టీపీఓ మణిహారిక హెచ్చరించారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్లో కొందరు అక్రమార్కులు ఎలాంటి అనుమతులను తీసుకోకుండా పెద్ద ఎత్తున ధర్జాగా, నిర్భయంగా పెద్ద ఎత్తున గోదామును నిర్మిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణ గోదాముపై స్థానికులు మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేశారు. ఈ అక్రమ నిర్మాణాలపై తూంకుంట మున్సిపల్ అధికారులు ఎట్టకేలకు స్పందించి పరిశీలించారు. గురువారం తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకటగోపాల్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్లో అక్రమంగా నిర్మించిన గోదామును మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి(టీపీఓ) మణిహారిక సిబ్బందితో కలసి జేసీబీ యంత్రాలతో కూల్చివేశారు. ఈ సందర్భంగా టీపీఓ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎవరైనా, ఎంతటి వారైన అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను చేపడితే ఏ మాత్రం సహించేది లేదని నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించారు.



## గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అధికారులు సమన్వయంతో పని చేయాలి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05) :
ఎలాంటి లోటు పాట్లు లేకుండా, సమస్యలు తలెత్త కుండ గణేష్ విగ్రహాల నిమజ్జనాల కార్యక్రమం విజయవం తంగా నిర్వహించేందుకై వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సహకరించాలని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి కోరారు. గురువారం శామీర్ పేటలో ట్రాఫిక్ ఏసీపీ ఆధ్వర్యంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమ సమన్వయం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా శామీర్ పేట పెద్ద చెరువులో గణేష్ విగ్రహాలను ఉత్సవాల కమిటీ నిర్వహకులు ఇబ్బందులు లేకుండా నిమజ్జన చేసేందుకై అవ సరమైన ఏర్పాట్లను బాధ్యతగా నిర్వర్తిం చాలని ఏసీపీ వెంకట్ రెడ్డి వివిధ శాఖల అధికారులను కోరారు. అనంతరం గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రాంతమైనటువంటి శామీర్ పేట పెద్ద చెరువును ఏసీపీ వెంకట్ రెడ్డి అధ్వర్యంలో శామీర్ పేట పోలీస్ ఇనెస్పెక్టర్ శ్రీవాద్, ఎంపీడీఓ మమతబాయి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకటగోపాల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సందర్శించి పరిశీలించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ -విద్యార్థులకు మరిన్ని సేవలు అందిస్తా



చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 5): జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సుధాకర్ ఎన్నికయ్యారు. 27సంవత్సరాల నుంచి ఓకేషనల్ ఇన్ స్ట్రక్టర్గా చేవెళ్ల ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్నందుకు విద్యాశాఖ గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులకు అందిస్తున్న సేవలను గుర్తించి విద్యాశాఖ అవార్డును బహుకరించడం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. విద్యార్థులకు మరిన్ని సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

### ఉపాధ్యాయులను సన్మానించిన నార్సింగి మున్సిపల్ చైర్మెన్



గండిపేట, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 05) : సమాజ శ్రేయస్సులో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిరేవుల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను మున్సిపల్చైర్మెన్ సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధాతలని అన్నారు. అలాంటి ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్రను పోషిస్తారని వివరించారు. ఉపాధ్యాయులను ఈ మేరకు సన్మానించుకోవడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాల్ గ్రామాన్ని ఎంసీపల్లి మండలంలో కలుపద్దని

## మేడ్చల్ నియోజవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జ్ వజ్రేశ్ యాదవ్ మొర పెట్టుకున్న నాయకులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05) :
ప్రస్తుతం శామీర్ పేట ముండల పరిధిలో ఉన్న పొన్నాల్ గ్రామాన్ని యదావిధిగా అదే మండలంలోనే కొనసాగించాలని, మూడుచింతలపల్లి మండలంలో కలుపోదని ఆ గ్రామ నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు గురువారం పొన్నాల్ గ్రామ మాజీ సర్పంచ్ బత్తివి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆ గ్రామ నాయకులు గడ్డం రమేశ్, మ్యాడబోయిన రమేశ్, యాస్కి నాగేశ్వర్ద్, రాఘవరెడ్డి, మధురెడ్డి, అనంతరెడ్డి, గోవర్ధన్ రెడ్డి లు తదితర నాయకులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్టీ తోటకూర వజ్రేష్ యాదవ్ ను కలసి వినతి పత్రాన్ని అందేశారు. తమ పొన్నాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. తమ పొన్నాల్ గ్రామాన్ని శామీర్ పేట మండల పరిధిలోనే కొనసాగించి ప్రజలకు అనుకూలంగా ఉత్తమ పరిపాలన చేకూర్చాలని, అందుకు తమకు అనుకూలంగా తగిన చర్యలను తీసుకోవాలని ఆ గ్రామ నాయకులు వజ్రేష్యదవ్కు విన్నవించారు.

# బాలాపూర్ 18 వ వార్డులో భూకబ్జాను అడ్డుకోవాలి

★అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినీత పత్రాన్ని అందజేశారు ★బాలాపూర్ గ్రామస్తులతోపాటు కంటెస్టెంట్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 05): బాలాపూర్ 18వ డివిజన్లో పార్కు స్థలాన్ని 2,200 చదరపు అడుగుల స్థలాన్ని కాపాడాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కు బాలాపూర్ గ్రామస్తులు తోపాటు కంటెస్టెంట్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్ వినతి పత్రాన్నీ సమర్పించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ 18 వ వార్డు సర్వేనెంబర్ 75 /1 విజయపురి కాలనీలో కబ్జాకు గురైన 2,200 చదరపు అడుగుల పార్కు స్థలాన్ని కాపాడాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ వార్డు కాంటెస్టెడ్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్, బోరా రవి మాదిగ, నీరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, గడ్డం వెంకటేష్ మస్కూరి సుధాకర్, తదితరులు గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. బాలపూర్ గ్రామస్తులందరూ వారు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో 18 వ వార్డులో ఉన్న సర్వే నెంబర్ 75/1 విజయపురి కాలనీ కి సంబంధించి బహిరంగ పార్కు స్థలాన్ని కేటాయించడం జరిగింది. బాలాపూర్ గ్రామానికి చెందిన కొందరు ప్రజా ప్రతినిధుల నేతలు ఈ పార్కు స్థలంపై కన్ను వేసి 25 సంవత్సరాల క్రితం లేఅవుట్లు ఓపెన్ ప్లేస్ లో చేసి ఉన్న స్థలాన్ని పక్కనన్ను ప్లాట్లు బై నెంబర్లతో దాదాపు పది డాక్యుమెంట్లతో 2,200 గజాలు స్థలాన్ని కొందరు మున్సిపాలిటీకీ చెందిన బడా ప్రజాప్రతినిధుల నేతలు సహకారంతో యదేచ్ఛగా కబ్జాకు పాల్పడ్డారని తెలిపారు. ఈ స్థలంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటూ షెడ్లు వేసుకుంటూ ప్రహరీ గోడ నిర్మాణం చేసి అన్యాక్రాంతం చేస్తుంటే మునిసిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వాపోయారు. మున్సిపల్ అధికారులు తమకు ఏమీ పట్టనట్లు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచిత్రం ఏమిటంటే పేదవాడు 60 గజాల స్థలంలో గూడుకట్టుకుంటే అడ్డగోలుగా కూలగొట్టి మీకు పర్మిషన్ లేదంటూ నానా హంగామా చేసే అధికారులు మరి ఈ కబ్జా స్థలం గురించి కళ్ళున్న కబోదులుగా ఎందుకు మారుతున్నారని వారు ప్రశ్నించారు...? వారు షెడ్డులతో ఇల్లు నిర్మిస్తుంటే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు సందేహాలకు తావిస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు ఇందులో భాగస్వామ్యులు అయ్యారా...? అనే అనుమానం కలుగుతుందని బాలాపూర్ గ్రామస్తులు ప్రశ్నించారు. వందల కోట్ల రూపాయల విలువచేసే ప్రజా స్థలాన్ని పార్కు స్థలాన్ని కబ్జా చేస్తుంటే అటువైపు చూసిన పాపాన పోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా వందల కోట్ల విలువ చేసే 2,200 గజాల స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడవలసిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. కార్పొరేషన్ కమిషనర్ కూడ ఈ విషయం తెలపడంతో వెంటనే చర్య తీసుకుంటామన్నారు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు అంటున్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చెయ్యడమే కాక హైడ్రాకు కూడా ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఈ సర్వేనెంబర్ 75/1 పార్కు అక్రమణ చేసిన భూ కబ్జాదారులపై వెంటనే చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బీజేఎంసీలో సానిటేషన్ సిబ్బందికి అండగా ఉంటాం

– డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెం బర్ 05) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పో రేషన్ పరిధిలో మున్సిపల్ కార్మికులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తమకు తెలియజేయాలని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని 3, 15, 16 వ డివిజన్లలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు సానిటేషన్ కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. సానిటేషన్ సిబ్బంది ఎంతో చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. అలాంటి సిబ్బందికి తాము అండగా ఉన్నామనే భరోసాను కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేసిన మున్సిపల్ సిబ్బంది



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05) : వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో చెరువుల వద్ద ఏర్పాట్లపై దృష్టి కేంద్రీకరించినట్లు అధికారులు తెలిపారు. అందులోభాగంగా కోకాపేట్ కొత్త చెరువును చవితి నిమజ్జనానికి సిద్ధం చేస్తున్నారు. చెత్త ఏ మాత్రం చెరువులో ఉండకుండా వీల్లేదని, ఏ ఒక్క ప్రైవేట్ వ్యక్తి లోపలికి దాటి రావడానికి లేకుండా చూసుకోవాలని తెలిపినట్లు వివరించారు. ప్రతి రోజు బ్లీచింగ్ సున్నం చల్లుతూ ఉండాలని జవాన్‌ను ఆదేశించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





కంద ుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 05): డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మండలంలో పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని చిప్పలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ ఎంపిటీసీ సభ్యులు లలిత కుమార్, నాయకులు బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో సత్కరించి వేడుకలు నిర్వహించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు రామ్‌దాస్, రాజు, పుష్పలత, సుధ, శ్రీరామ్, అంగన్‌వాడి టీచర్ రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

★★ తుక్కుగూడ మున్సిపాలిటీలో జాగృతి మహిళా కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ... గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి గణపయ్యను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

డిజేలను ఉపయోగించ వద్దు ప్రశాంత భజనలు చేద్దాం

షాద్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 05 ) : మట్టి గణపయ్యను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని షాద్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంలో జీఎం పటేల్ ఫంక్షన్‌హాల్‌లో ఎస్ఐ జె కృష్ణయ్య ఆద్వర్యంలో పిసి కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రత్యేక అధికారులు, సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ... వినాయక చవితి నవరాత్రులు పూజల అనంతరం నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. గణేశ్ మండపాల వద్ద ఎవరైన ఒక్కరు భద్రత ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి భద్రతలతో నిర్వహికులు గణేశ్ ప్రత్యేక పూజకార్యక్రమాలను నిర్వహించుకోవాలని అన్నారు. గణేశ్ మండపంలో విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నవరాత్రులు ముగింపు రోజన గణేశ్ విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పోలీస్‌వారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వినాయకుని నిమజ్జనం సమయంలో చెరువులు,కుంటలు, వాగుల వద్ద యువకులు అప్రమత్తంగా ఉండాలని, ఊరేగింపులో డిజేలకు అనుమతి లేదని అన్నారు. రాత్రి గణపయ్య పూజ కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో భజనలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ లాలయ్య, రమేష్‌కుమార్, చౌదరిగూడ ఎస్ఐ ప్రత్యేక అధికారులు వివిద పార్టీల నాయకులు యువకులు పాల్గోన్నారు.

## కబ్జాదారుల నుంచి తమ ప్లాట్లను రక్షించాలని భాధితుల ఆందోళన

గ్రామపంచాయతీ లేఅవుట్‌లో ప్రహారీ నిర్మించి తమను లోనికి రాన్వీడం లేదని ఆవేదన



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్–05) : గ్రామపంచాయతీ లేఅవుట్‌లో తాము కొనుగోలు చేసిన ప్లాట్లలోకి తమను కొంత మంది కబ్జాదారులు రానివ్వడం లేదని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూరకు చెందిన బద్దం భూపాల్ రెడ్డి, గ్యారాల హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కుంట్లూర్‌లో బుధవారం తమ ప్లాట్ల వద్దకు వెళ్లి కబ్జాదారులు చేస్తున్న దౌర్జన్యాన్ని వివరిస్తూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం కొన్న తమ ప్లాట్ల పరిధిలోకి తాము వెళ్తుంటే పక్క ప్లాట్ల యజమానులు తమను లోపలికి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. సర్వే నెంబర్ 201లో చేసిన లేఅవుట్‌లో 541,542 నెంబగల ప్లాట్లు తాము గతంలో కొనుగోలు చేశామని పేర్కొన్నారు. తమ ప్లాట్లలోకి తమను వెళ్లన్వికుండా అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. గ్రామపంచాయతీ అనుమతులతో ఉన్న ఈ వెంచర్‌లో ఇతర వ్యక్తులు ప్రహారీ నిర్మాణం చేపట్టి రోడ్డును కబ్జాచేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. తమ ప్లాట్లలో సైతం గుంతలు తీస్తు తమవి కావని భేదిరిస్తున్నారన్నారు. చుట్టు ఉన్న ప్రహారిని కూల్చివేయాలని గతంలో కమీషనర్‌కు ఫిర్యాదు చేయగా పాక్షికంగా కూల్చివేసి చేతులు దులుపుకున్నారన్నారు. తమ ప్లాట్లు తమకు కాకుండా చేస్తున్న కబ్జాదారుల పై ఉన్నతాధికారులకు చట్టపరమైన చర్యల కోసం ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. అవసరమైతే న్యాయ పోరాటానికైన వెనుకాడమని వారు హెచ్చరించారు. కబ్జాకు గురైన తమ ప్లాట్లను అధికారులు వెలికి తీసి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## బాలాపూర్ గణనాథుని వద్ద పనులను పరిశీలించిన రాచకొండ సి పి సుధీర్ బాబు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 05): ప్రపంచంలోనే విశేషమైన ఆదరణ పొందిన ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుడి వద్ద పనులను రాచకొండ సి పి సుధీర్ బాబు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఏసిపి లక్ష్మీకాంత్ బాలాపూర్ సిఐ భూపతి ట్రాఫిక్ డిసిపి పరిశీలించారు. నవరాత్రులలో వేల సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకునే సీసీ కెమెరాలు నిఘా ఏర్పాటు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బాలాపూర్ వచ్చే వాహనాలు వచ్చే మార్గం వెళ్లే మార్గం ఒకేలా ఉండకుండా చర్యలు తీసుకుంటామని డిసిపి తెలిపారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు సామర్థ్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను గురువారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులతో కలిసి రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన వివరించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఫుడ్ కమీషన్ సభ్యులు తదితరులు ఉన్నట్లు గోలి శ్రీనివాస్‌రెడ్డి వివరించారు.

## మట్టితో చేసిన గణేషుడిని పూజించడం ఆనవాయితి..



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 05)ః మట్టితో చేసిన గణేషుడిని పూజించడం ఆనవాయితిగా వస్తుందని, మట్టి వినాయకుడిని పూజించడం వలన ఎంతో శ్రేయస్కరం అని ఉపేందర్‌నాథ్‌రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి సందర్భంగా సిటిజన్స్ కౌన్సిల్ తరపున జాయింట్ సెక్రటరి బి. ఉపేంద్రనాథ్ నెక్నాంపూర్, పయనీర్ ఎస్టేట్, మరియు వెంకటేశ్వర కాలనీలో ప్రతి ఇంటికి పర్యావరణ హిత మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాల వినియోగం పర్యావరణానికి చాలా ప్రాముఖ్యత కలిగి ఉందని, మట్టి విగ్రహాలు పూజించడం వలన సాంప్రదాయంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తొడ్పడిన వాళ్లం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నివాసితులు తదితరులు పాల్గొన్నారు.